JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । శనివారం 27-09-2025
Medchal - Malkajgiri । Saturday 27-09-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 122 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 122 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me

jayabheripaper@gmail.com

## మరో రంగంపై 100 శాతం టారిఫ్ ట్రంప్




**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్ళీ సుంకాలపై ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నారు. ఆయన ఫార్మా రంగంపై 100 శాతం సుంకం విధించారు, అంటే ఇప్పుడు ఔషధాలపై 100 శాతం సుంకం విధించారు. ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్రూత్‌లో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని అందించారు. ట్రంప్ శుక్రవారం (సెప్టెంబర్ 26)న మాట్లాడుతూ, మేము ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై సుంకాన్ని పెంచుతున్నామని అన్నారు. ట్రంప్ ట్రూత్ పోస్ట్ ద్వారా మాట్లాడుతూ, ''అక్టోబర్ 1, 2025 నుంచి, ఏదైనా బ్రాండెడ్ లేదా పేటెంట్ పొందిన ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై

...మిగతాది 2 లో

## ఐక్యరాజ్యసమితిలో పాక్ ప్రధాని ముసలి కన్నీరు

- అసలు విషయం వదిలేసి.. భారత్‌పై విషం చిమ్మే కుట్ర!
- ఇండస్ జల ఒప్పందానికి విధేయతపై వివాదం
- ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ సమస్య



**జయభేరి, న్యూఢిల్లీ:**

శుక్రవారం ఐక్యరాజ్యసమితి జనరల్ డిబేట్‌లో పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రసంగిస్తూ.. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒప్పందంలోని నిబంధనలు, అంతర్జాతీయ చట్టం రెండింటినీ భారత్ ఉల్లంఘించిందని ముసలి కన్నీరు కార్చారు. అయితే.. అందుకు కారణం అయిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి పాక్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ఆయన వివరించలేదు.

...మిగతాది 2 లో

## కుత్బుల్లాపూర్‌లో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు




**జయభేరి, రంగారెడ్డి, సెప్టెంబర్ 26:**

ఏడాదిన్నర కాలంగా కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇంటి పన్ను రసీదుల ఆధారంగా జరిగే రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి, డి.పోచంపల్లి, బహదూర్‌పల్లిలోని కొన్ని ప్రాంతాలు మినహా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలోని భూములు, ఇండ్ల స్థలాలు, ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని జరుగుతున్నాయి.హౌస్ టాక్స్‌లపై రిజిస్ట్రేషన్లు గందరగోళంగా మారడంతో ఏడాదిన్నర

...మిగతాది 2 లో

# యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు



...మిగతాది 2 లో

**ప్రపంచ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఆ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా సంకల్పించిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యంతో పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్ శిల్పారామం వేదికగా నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్ - 2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన ప్రాజెక్టులను ఆవిష్కరించనున్నారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ టూరిజం పాలసీని ఆవిష్కరించిన నేపథ్యంలో పలు సంస్థలు రాష్ట్రంలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు కలిగిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టూరిజం కాంక్లేవ్ లో పర్యాటక శాఖ చేపట్టనున్న పలు కార్యక్రమాలతో పాటు నూతన ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. ప్రధానంగా అనంతగిరి కొండల్లో జాయ్‌సన్ మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ, మహీంద్రా కంపెనీ ఆధ్వర్యంలో వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్, తెలంగాణలో టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్ సెంటర్ ఏర్పాటు వంటి ప్రాజెక్టులను ప్రకటించబోతున్నారు. బుద్ధవనాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన Fo Guang Shan సుముఖంగా ఉంది. ముఖ్యమంత్రి సమక్షంలో ఈ సంస్థలు ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి. ఫలితంగా రాష్ట్రానికి రూ.15 వేల కోట్లు పెట్టుబడులు రావడంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల మందికి ఉపాధి లభించనుంది. చలన చిత్రాల నిర్మాణంలో ప్రపంచ స్థాయి కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. సినిమా నిర్మాణాలకు సంబంధించి ఈ పోర్టల్ ద్వారా సింగిల్ విండో అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఏఐ ద్వారా ద్వారా వివిధ లొకేషన్లలో షూటింగ్‌లకు తక్షణ అనుమతి లభిస్తుంది. వైద్యం కోసం ప్రపంచ నలుమూలల నుంచి ఇప్పటికే హైదరాబాద్ నగరానికి పెద్ద సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో మరింత విస్తృతం చేయాలన్న ఆలోచనతో...



## కేసీఆర్ ను కడిగిపారేసిన కాగ్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 26 :**

కేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. ఇక పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా పనిచేశారు. అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్‌స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి.తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్ లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు

...మిగతాది 2 లో

## ఇక ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్

- మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలు
- చదువు చెప్పడంలో మహిళలే బెస్ట్
- విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు..
- విలువలతో కూడిన విద్యనందించాలి
- మంచి చేయరు... చేస్తే ఓర్వలేరు
- టీచర్లతో సీఎం బాబు ముఖాముఖి




**జయభేరి, అమరావతి, సెప్టెంబర్ 26:**

ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని... దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేష్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టాను.

...మిగతాది 2 లో

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం అర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు

మెడికల్ వాల్యూ టూరిజం (ఎంవీటీ) పోర్టల్‌ను కూడా ప్రారంభిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రులు, అందుబాటులో ఉన్న వైద్య సేవలు, బీమా సౌకర్యం, వీసా జారీ, పొడగింపు వంటి సేవల వివరాలు పోర్టల్ ద్వారా అందుబాటులోకి వస్తాయి. ఆయా దేశాల నుంచి వచ్చే వారికి భాషాపరమైన ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌లేటర్ల వివరాలను కూడా పొందుపరిచారు. తాజాగా హెలి టూరిజాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతోంది. తొలుత హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభించనున్నారు. పర్యాటకుల ఆదరణ ఆధారంగా తదుపరి దానిని మరింతగా విస్తరిస్తారు. వైవిధ్యమైన తెలంగాణ వంటలు.. హైదరాబాద్ బిర్యాని, సర్వపిండి, సకినాలు వంటి ప్రత్యేక వంటకాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రాంతాల వారిగా ఆయా వంటలకు సంబంధించిన మ్యాప్ తయారు చేశారు. తెలంగాణను సందర్శించే ప్రతి పర్యాటకుడికి సరైన భద్రత కల్పించడం ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలకు రైళ్లు, బస్సులు, ఇతర రవాణా సౌకర్యాలకు సంబంధించి ఐఆర్సీటీసీ, ఇతర ట్రావెల్ సంస్థలతో టూరిజం శాఖ ఒప్పందం చేసుకోనుంది. పర్యాటకుల కోసం డిజిటల్ టూరిజం కార్డులను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ కార్డును రీచార్జ్ చేసుకోవడం వల్ల వివిధ ఆలయాలు, రవాణా వాహనాలు, హోటళ్లలో రాయితీలు వంటి అదనపు సౌకర్యాలు అందుతాయి. పర్యాటక రంగంలో అందించే సేవల ఆధారంగా హోటళ్లు, ఇతర సంస్థలకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేయనుంది. హుస్సేన్ సాగర్‌లో 120 సీట్ల సామర్థ్యమున్న ముచుకుందా డబుల్ డెక్కర్ బోట్‌ను ప్రభుత్వం ప్రారంభించనుంది.

## సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. 400 నుండి 599 ఎస్ ఎఫ్ టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఒక ఇల్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోతామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు.

ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని, 4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్‌రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం టారిఫ్ ట్రంప్

100 శాతం సుంకం విధిస్తాము, సంబంధిత కంపెనీ తన తయారీ ప్లాంట్‌ను అమెరికాలో ఏర్పాటు చేయకపోతే ఇది వర్తిస్తుంది. ఏదైనా కంపెనీ ప్లాంట్ పనిని ప్రారంభించినట్లయితే, దానిపై సుంకం విధిస్తాం. ఈ అంశంపై దృష్టి సారించినందుకు ధన్యవాదాలు.'' ట్రంప్ మరో పోస్ట్ ద్వారా మాట్లాడుతూ, ''మేము కిచెన్ క్యాబినెట్‌లు, బాత్రూమ్ వ్యానిటీలు, వాటికి సంబంధించిన ఉత్పత్తులపై అక్టోబర్ 1,2025 నుంచి 50 శాతం సుంకం విధిస్తాము.'' మన హెవీ ట్రక్ తయారీదారులను ఇతర దేశాల నుంచి అన్యాయమైన పోటీ నుంచి రక్షించడానికి, నేను అక్టోబర్ 1,2025 నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో తయారైన అన్ని భారీ ట్రక్కులపై 25 శాతం సుంకం విధించబోతున్నాను. మనం మన ట్రక్ డ్రైవర్లను ఆర్థికంగా బలంగా, శక్తివంతంగా ఉంచాలి. ''భారత్, అమెరికా మధ్య గత కొన్ని రోజులుగా సుంకాల కారణంగా ఉద్రిక్తత నెలకొంది, అయితే ఇప్పుడు రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభమయ్యాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ అమెరికా పర్యటన తర్వాత వాణిజ్య ఒప్పందంపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. ఫలితంగా సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 236.15 పాయింట్లు నష్టపోయి 24,654.70 వద్ద క్లోజ్ అయింది. ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్లు బలహీనంగానే ప్రారంభమయ్యాయి. గత సెషన్ ముగింపు 81,159.68తో పోలిస్తే, సెన్సెక్స్ 80,956.01 వద్ద మొదలైంది. ట్రేడింగ్ సాగే కొద్దీ అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో ఒక దశలో 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయింది. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తడంతో మార్కెట్ కోలుకోలేకపోయింది.

## పాక్ ప్రధాని ముసలి కన్నీరు

తన ప్రసంగంలో షెహబాజ్ షరీఫ్ సింధు జలాల ఒప్పందంపై పాకిస్తాన్ వైఖరిని తెలిపారు. "సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడానికి భారత్ చేసిన ఏకపక్ష, చట్టవిరుద్ధమైన ప్రయత్నం ఒప్పందంలోని నిబంధనలను అలాగే అంతర్జాతీయ చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తుంది. ఈ జలాలపై మన ప్రజల విడదీయరాని హక్కును మేం కాపాడుకుంటాం. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే అది యుద్ధ చర్యకు సమానం" అని షరీఫ్ హెచ్చరించేలా మాట్లాడారు.

అయితే ఈ వాదనలు ఉన్నప్పటికీ, సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రస్తావించలేదు. ఒప్పందంలోని నిబంధనలను పునరుద్ధరించడానికి ముందస్తు షరతుగా భారత్ పదేపదే ఈ డిమాండ్‌ను లేవనెత్తింది. ఈ ఒప్పందం పట్ల పాకిస్తాన్ వైఖరిని ఉగ్రవాదానికి జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి "తీవ్రమైన ప్రయత్నం"గా భారత అధికారులు అభివర్ణించారు.

**ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ సమస్య**

జల వివాదంతో పాటు పాక్ ప్రధాని షరీఫ్ తన ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో కశ్మీర్‌పై పాకిస్తాన్ వైఖరిని పునరుద్ఘాటించారు. "నేను కశ్మీరీ ప్రజలకు అండగా నిలుస్తానని, పాకిస్తాన్ వారితో అండగా నిలుస్తుందని, త్వరలోనే ఒకరోజు కశ్మీర్‌లో భారత్ నిరంకుశత్వం నిలిచిపోతుందని నేను హామీ ఇవ్వాలనుకుంటున్నాను" అని కశ్మీర్ ప్రజలను ఉద్దేశించి ఆయన అన్నారు. సింధు జలాల ఒప్పందం ప్రకారం జలాల భాగస్వామ్య ఏర్పాట్లతో పాటు కశ్మీర్ వివాదం, సీమాంతర ఉగ్రవాదం కీలకమైన వివాదాస్పద అంశాలుగా ఉన్నందున, ఈ ప్రకటన భారత్‌పాకిస్తాన్ సంబంధాల సంక్లిష్టతను మరింత స్పష్టం చేశాయి.

# ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

**2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు.**

అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్-1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్-1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్-1 నుంచి లెవల్ 4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్-1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది. హెచ్-1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్-1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్-1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్-1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది. ట్రంప్ హెచ్-1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ - జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రైమ్‌లైనర్ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ - బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ - ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు. ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్-1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్-1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ-ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ (గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ-1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం. ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్-500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4 అంటీ-డ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్‌ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీ-డ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్-2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి. ట్రంప్ హెచ్-1బీ మార్పు భారత-అమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది. టాటా రద్దు, టెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక. దీర్ఘకాలంలో, భారత్ స్వయం సమృద్ధి ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది, ట్రంప్ పునరాలోచనలకు దారి తీస్తుంది.

## డీఎస్సీ నోటిఫికేషన్

అవినీతి లేకుండా పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం... టీచర్ల నియమించాం. 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టిన మంత్రి నారా లోకేష్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఇక టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ... జాబు గ్యారెంటీ అని చెప్పాను... దాన్ని నిజం చేస్తున్నాం. రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాం.. 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టాం.. 1,96,619 ఉద్యోగాలిచ్చాం. ఇక పైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది' అని సీఎం చెప్పారు.

'సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికం లేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు' అని చంద్రబాబు అన్నారు.

'తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు. ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం' అని ముఖ్యమంత్రి చెప్పారు.

'విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది' అని సీఎం వివరించారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. 2019, 24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సీఎం చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గమనించాలని... సమాజానికి మంచి పేరు తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు సూచించారు.

## కుత్బుల్లాపూర్‌లో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు

కాలంగా ఇక్కడ ఇంటి పన్ను పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లను నిలిపివేశారు. గత ఏడాది కిందట ఇక్కడ సబ్ రిజిస్టర్‌గా పని చేసిన జ్యోతి ఓ తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారన్న నెపంతో ఆమెను విధుల్లోంచి తప్పించిన ప్రభుత్వం.. ఆమెను జైలుకు కూడా పంపింది. తాజాగా అశోక్ కుమార్ అనే రిజిస్ట్రేషన్ అధికారి బాచుపల్లిలోని నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేశారని, అది గిఫ్ట్ డీడ్‌గా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆయనను సర్కారు సస్పెండ్ చేసింది. 60 గజాల లోపు వాటిని చేయొచ్చన్న ముసుగులో 100 గజాల దాటిన వాటిని సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా కొందరు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రస్తుతం ముగ్గురు సబ్‌రిజిస్ట్రార్‌లు (జాయింట్ రిజిస్ట్రార్ 1,2,3) పని చేస్తున్నారు. ఇక్కడ ప్రతినిత్యం సరాసరి 150 వరకు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. అధికారులు డాక్యుమెంట్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అవి క్లియర్ టైటిలేనా, ప్రభుత్వ భూములా..? నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయా..? వాటిపై ఏవైనా వివాదాలు అభ్యంతరాలు ఉన్నాయా?..వంటి వాటిని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు తాజాగా చోటు చేసుకున్న ఓ రిజిస్ట్రేషన్ ఊతమిస్తోంది. బాచుపల్లి మండలం, రాజీవ్‌గాంధీనగర్‌లోని ఓ 110 గజాల స్థలంలో ఉన్న ఇంటికి సంబంధించి ఇంటి పన్ను పత్రాల ఆధారంగా ఈ నెల 8న ఓ మహిళ పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. కరెక్టుగా మరో మూడు నిమిషాల వ్యవధిలోనే అదే రిజిస్ట్రేషన్ పత్రాలను గిఫ్ట్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంలో పెద్దమొత్తంలో చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. లక్షల్లో డబ్బులు తీసుకొని క్షణాల వ్యవధిలో రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఒక్కరోజులోనే రూ. లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు వినికిడి. ఈ అక్రమ దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ జరిపితే కుప్పలు తెప్పలుగా ఇటువంటి రిజిస్ట్రేషన్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇదే విషయంపై కుత్బుల్లాపూర్ జాయింట్ రిజిస్ట్రార్ 1 మధుబాబును వివరణ కోరగా, మొదట్లో అలాంటిదేమి లేదని, ఒకవేళ ఇంటి నంబరు పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే 60 గజాల లోపు ఉంటేనే చేస్తామన్నారు. మరీ 110 గజాల ఇంటిని, అది కేవలం మూడు నిమిషాల వ్యవధిలోనే రెండు రిజిస్ట్రేషన్లు ఎలా చేశారని ప్రశ్నిస్తే తర్వాత మాట్లాడుదామంటూ మాట దాటవేయడం గమనార్హం.

## కేసీఆర్ ను కడిగిపారేసిన కాగ్

ప్రధాన భాగం. అకేసీఆర్.. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, ప్రత్యేక రాష్ట్ర సాధకుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతుబీమా, పింఛన్లకు మంచి గుర్తింపు ఉంది. అయితే కేసీఆర్ పాలన అంతా మేడిపండు చందమే అని కాగ్ స్పష్టం చేసింది. తొమ్మిదేళ్ల పాలనలోని డొల్ల తనాన్ని బయట పెట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన నిర్ణయాలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన నిర్వహణ, ప్రజోపయోగ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వంటివి ఈ నివేదికలో ప్రధానంగా వెల్లడయ్యాయి. తొమ్మిదేళ్లలో తెలంగాణ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.9.12 లక్షల కోట్లకు చేరింది, ఇందులో జీతభత్యాలు, పరిపాలన ఖర్చులు, రుణాల వడ్డీలు, చెల్లింపులు ప్రధాన భాగం. అదే సమయంలో, రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కేపిటల్ వ్యయం కేవలం రూ.2.55 లక్షల కోట్లతో సరిపెట్టారు. ఈ అసమతుల్యత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి లేనట్లు చూపిస్తుంది. రెవెన్యూ వ్యయంలో 85% జీతాలు, సబ్సిడీలు, నిర్వహణ ఖర్చులకే సరిపోయింది, కొత్త ఆస్తుల సృష్టి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయి. 2014లో రూ.79,880 కోట్లుగా ఉన్న రాష్ట్ర అప్పు, 2023 నాటికి బడ్జెటరీ అప్పులు రూ.3.56 లక్షల కోట్లకు, బడ్జెటేతర అప్పులు రూ.1.98 లక్షల కోట్లతో కలిపి మొత్తం రూ.5.07 లక్షల కోట్లకు చేరింది. జీఎస్‌డీపీలో గ్యారంటీ అప్పులు 10% మించకూడదనే నిబంధనను ఉల్లంఘిస్తూ, తెలంగాణ 15% దాటిన ఏకైక రాష్ట్రంగా నిలిచింది. ఈ అప్పులు కేవలం అభివృద్ధి కోసం కాక, నిర్వహణ ఖర్చుల కోసం కూడా తీసుకోవడం గాడితప్పిన ఆర్థిక వ్యవస్థకు నిదర్శనం. కేసీఆర్ పాలనలో కాళేశ్వరం సింహభాగం నిధులను మింగేసింది. మొత్తం కేపిటల్ వ్యయంలో రూ.లక్ష కోట్లు నీటిపారుదలకు, ప్రధానంగా కాళేశ్వరంపై ఖర్చు చేశారు. సీతారామ, పాలమూరు వంటి ఇతర ప్రాజెక్టులకు నామమాత్రంగా నిధులు కేటాయించారు. దక్షిణ తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. కాళేశ్వరం బరాజు నిర్మాణంలో అవినీతి, నాణ్యతా లోపాలు రాష్ట్రానికి భారమయ్యాయి. కేసీఆర్ పాలనలో విద్య, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం. ప్రభుత్వ విప్

జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:



రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఎసిఎస్ గోదాముల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యమును నిల్వ చేసుకోవడానికి 38.5 లక్షలతో గోదాముల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. పిఎసిఎస్ కు డిసిసిబి చైర్మన్ తో మాట్లాడి 50 లక్షల రూపాయలు విడుదల చేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరూప్పల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, డైరెక్టర్లు చెక్కల మల్లేశం, జల్ల వెంకటేష్, దుంబాల రామచంద్రయ్య, పోరెడ్డి మాధవి లత, గిద్దె అండమ్మ, చింతపండు చంద్రమౌళి, భూక్య నర్సింలు, దాసరి నర్సింలు, బానోతు బిచ్చ, వేముల లక్ష్మీ నరసయ్య, సీఈవోలు నార రమేష్, బొరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయకులు అడ్వకేట్ పడాల శ్రీనివాస్, ఎలగల వెంకటేశం, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందుచేత

- మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మ్యాకల కనకయ్య ముదిరాజ్

జయభేరి, మార్కుక్, సెప్టెంబర్ 26 :

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కుక్ మండల్ బిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మేకల డేవిడ్, ఉప్పరి యాదగిరి, ఉప్పరి కరుణాకర్, ఉప్పరి ఉపేంద్ర, నారని ఎల్లం, కృష్ణ, తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్




జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 26 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ కార్యక్రమాన్ని గజ్వేల్ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేశారు. సందర్భంగా కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల పట్ల తల్లి దండ్రులు ఎలా నడుచుకోవాలి, విద్యార్థిని ల భవిష్యత్తు కు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్మీడియట్ విద్యాశాఖ తీసుకుంటున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మొదటి సంవత్సరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మెడల్ ప్రజెంట్ చేశారు. అనంతరం బీసీ హాస్టల్ వార్డెన్ గీతాంజలిని, జ్యోతిని కళాశాల ప్రిన్సిపల్ సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి



జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని రజక సంఘం గ్రామ అధ్యక్షుడు జూపల్లి నాగేష్అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని దాత నమిలే శ్రీలత నర్సింహులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బినారము కనకయ్య, కోశాధికారి జూపల్లి తిరుపతి, రజక సంఘం సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మోటూరువానిపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వైస్ ఎంపీపీ బంధం



జయభేరి, పరవాడ:

పరవాడ మండల ప్రజా పరిషత్ నిధులు నుంచి మంజూరు అయ్యిన నిధులుతో రావాడ గ్రామ పంచాయితీ, మోటూరువాణిపాలెం గ్రామంలో దాలిబోయిన నాయుడు ఇంటి నుంచి రైతు భరోసా కేంద్రం వరకు సీసీ రోడ్డు పనులను పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు కోన రామారావు, ఎక్స్ ఎంపీటీసీ కావలి రాజు, వార్డ్ మెంబర్ మొల్లి వెంకట రావు ,కావలి వాసు, కేవీ అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 5వ రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ ధనలక్ష్మి అవతారంలో, శ్రీ రాజరాజేశ్వరి మాత శ్రీ రామేశ్వరి దేవి అవతారంలో వచ్చిన భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చినారు. ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ, వారి శిశు బృందం నాణ్యాలతో అమ్మవారికి వచ్చిన భక్తులచే కనకాభిషేకం వైభవంగా నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారిని స్వర్ణ రథంలో అమ్మవారిని మాడవీధులలో కోలాటాలు, భజనలతో అమ్మవారిని పల్లకి సేవ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం మహిళ సభ్యురాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కోటి యాభై లక్షల విలువగల సెల్ ఫోన్లు రికవరీ

జయభేరి, రాయచోటి:

రాయచోటిలోని ఎస్పీ కార్యాలయం లో సెల్ ఫోన్ల రికవరీ పై ఎస్పీ ధీరజ్ కునిబిల్లి మీడియాతో మాట్లాడారు. స్పెషల్ టీం ద్వారా గత మూడు సంవత్సరాల నుంచి పోగొట్టుకున్న సెల్ఫోన్లకు సంబంధించి ఎనిమిదవ సారి జిల్లా వ్యాప్తంగా 610 మొబైలతో పాటు, ఒక ,లాప్టాప్ ను రికవరీ చేయడం జరిగిందన్నారు.వీటన్నిటి విలువ సుమారు కోటి 50 లక్షలు ఉంటుందన్నారు. గత రెండు,మూడు సంవత్సరాల నుంచి దాదాపుగా 2237 ఫోన్ల రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకి విజ్ఞప్తి చేస్తూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోగొట్టుకున్న ఫోన్ నెంబరుతో పాటు ,ఐఎంఈఐ నెంబర్ ను స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని లేదా ఎస్పీ కార్యాలయం లోని జిల్లా రికవరీ టీమ్ గాని తెలియజేయాల్సిందిగా కోరారు. పోగొట్టుకున్న సెల్ నందు ఎవరైనా సిమ్ కార్డును వేసినట్లయితే వెంటనే టెక్నికల్ టీంకు సమాచారం అందుతుందన్నారు. పోగొట్టకున్న ఫోన్లు రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా తమ సొంత నిధులతో టెక్నికల్ టీం ద్వారా రికవరీ చేయడం జరిగిందన్నారు.

# క్షీరసాగర్లో ఘనంగా చాకలి ఐలమ్మ వేడుకలు

జయభేరి, ములుగు, సెప్టెంబర్ 26 :




తెలంగాణ వీర వనిత, వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కొన్యల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా వారి ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ మహిళా శక్తికి బహుజన ధీరత్వానికి చిట్యాల ఐలమ్మ ప్రతీకగా నిలిచారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో వారి పోరాటా స్ఫూర్తి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకమన్నారు, ప్రజా వ్యతిరేక పాలనపై దిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనతత్వం ఎల్లవేళల ఎందరో నాయకులకు ఉద్యమకారులకు ఆదర్శమని తెలిపారు.మన తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అన్నారు,

భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక మన చాకలి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ చూపిన తెగువ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయమన్నారు. ఈ కార్యక్రమంలోయువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలు

జయభేరి, దేవర[illegible]ండ :



శ్రీశ్రీశ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో 5 వ రోజు శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు శ్రీ మహాలక్ష్మి మాత అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలతో పంచామృతాభిషేకం, సహస్రనామ కుంకుమార్చన పూజలు మహిళలచే ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ని పూర్ణ కలశంతో దేవస్థానం కమిటీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానం రాబోవు రోజుల్లో మరో పెద్ద పుణ్యక్షేత్రం అవుతుందని, భక్తి భావంతో ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో ముందుకు తీసుకుపోతున్నారు ముఖ్యంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీని అభినందించినారు అంతేకాకుండా ఎల్లవేళలా దేవస్థానం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, లింగంపల్లి శ్రీనివాస్, పున్న వెంకటేశ్వర్లు, దేవస్థానం వ్యవస్థాపక నిర్వాహకులు గాజుల ఆంజనేయులు, కిన్నెర హరికృష్ణ, పద్మశాలి సంఘం అధ్యక్షులు, ఉప్పల శ్రీనివాసులు పాల్గొని రాబోవు రోజులలో దేవస్థానం కు అన్ని విధాలుగా అభివృద్ధి విషయమై సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మస్న మణిదీప్, కోశాధికారి చెరిపెల్లి ఎల్లయ్య, మాకం చంద్రమౌళి (CM), పున్న శ్రీనివాసులు, చిలుకూరి వెంకటేశ్వర్లు, పున్న వెంకటేష్ (నేత), వనం శ్రీనివాసులు, మహిళలు వనం సుజాత, చెరిపల్లి జయలక్ష్మి, ఉన్న శైలజ గుర్రం విజయలక్ష్మి, వనం పుష్పలత, వనం వసంత, చిలువేరు నిర్మల, మస్న యాదమ్మ, రవళి, మాకం సువర్ణ, పున్న లీలావతి, వనం మానస, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, అరవింద్ భక్తులు, కమిటి సభ్యులు. ట్రస్ట్ సభ్యులు, గౌరవ సలహాదారులు, మహిళలు. కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాలు విజయవంతం చేసి అనంతరం తీర్థప్రసాదాలు, మహా ప్రసాదం స్వీకరించి శ్రీ మహాలక్ష్మి మాత అమ్మవారి దివ్యమంగళ ఆశీస్సులు పొందినారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 25:



తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కుమారుడు శేఖర్ రెడ్డి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, నాంసాని సత్యనారాయణ, జాలిగాం కృష్ణ, తలారి శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్, హరి నాయక్, చంద్రమౌళి, ఎండి రహమత్, మహేష్, మాన్సింగ్ నాయక్ పాల్గొన్నారు.

దుర్గామాతకి కుంకుమ పూజలు...

జయభేరి, గార్ల, సెప్టెంబర్ 26: మహబూబాబాద్ జిల్లా,గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టాపురం గ్రామంలో దుర్గా మాత అమ్మవారికి శుక్రవారం భవాని మాలదారులు,భక్తులు కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా భవాని మాలదారులు,భక్తులు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.దుర్గామాత సన్నిధిలో కుంకుమార్చన పూజను దుర్గాదేవికి నామాలను జపిస్తూ కుంకుమను సమర్పించే ఒక పవిత్రమైన ఆరాధన అని తెలిపారు. ఆస్వియుజ మాసంలో అమ్మవారు మహాశక్తి సంపన్నురాలుగా ఉండి ప్రజలకు ఉండే సమస్త జ్వర పీడన, శరీరంలో ఉండే ఉష్ణ సంబంధిత వ్యాధులను తగ్గిస్తారని తెలిపారు.ఈ మాసంలో అమ్మవారు పది రూపాల్లో దర్శనమిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు, భక్తులు బాదావత్ రవి, కోటేష్, సైదులు, బాలు, ప్రవీణ్, ఉమా భద్రు, బిచ్చు, చిన్న, గిరి, బావు సింగ్, రాందాస్, లక్ష్మణ్, వీరన్న,కిషన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం.. త్యాగం చిరస్మరణీయం

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక
- భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామంతపూర్ రజక సంఘం, కుషాయిగూడ దోభి ఘాట్ లో అలాగే ECIL X Road



చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయం. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో Dr AS Rao Nagar డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వర్ రావు, BRS పార్టీ రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రావు, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సర్వ బాబు యాదవ్, చాంద్ పాషా, సూరం శంకర్, పవన్ కుమార్, దయాకర్ రెడ్డి, కుమార స్వామి, మానెమ్మ, బాలరాజు, మహేష్‌గౌడ్, చల్ల వెంకటేష్, అశోక్, రహీం, యాకయ్య, రాజిరెడ్డి, రవి, పాషా, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

- పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి
- గుండ్లపోచంపల్లిలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ సా యుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ అధికారులు, బీజేపీ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఐలమ్మ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శనీయమని తెలిపారు. ఐలమ్మ వర్ధంతి, జయంతిలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ పౌరుషాన్ని పోరాటాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమస్ఫూర్తిని చూపిన గొప్ప పోరాటయోధురాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, మున్సిపల్ అధ్యక్షుడు కవేరి శ్రీధర్, ముక్కిడిగాళ్ళ మహేష్, రజక సంఘం నాయకులు మలిగే అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అందరి బాధ్యత

- మేనేజర్ శ్రీనివాస్ గౌడ్
- గుండ్లపోచంపల్లిలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం




**జయభేరి, మేడ్చల్ :**

స్వచ్ఛతను సామాజిక ఉద్యమంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా పాటించినప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా మున్సిపల్ అధికారులు కార్మికులతో కలిసి నారాయణ చెరువు పరిసరాల్లో ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్"లో ఒక గంట శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతను పాటిస్తూ, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్ర మోహన్, వార్డు అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగైనెస్ట్ డ్రైవ్ పై పరవాడ పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకెలపాలెం బ్రిడ్జి వద్ద ఫార్మాసిటీ వైపు నుండి లంకెలపాలెం వైపు అగైనెస్ట్ డ్రైవ్ చేస్తూ వస్తున్న ద్విచక్ర వాహన దారులపై ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో రోడ్డు రవాణా సురక్షితంగా ఉండేలా అగైనెస్ట్ డ్రైవ్ చేసిన వాహనదారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా పరవాడ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ లంకెలపాలెం బ్రిడ్జి వద్ద అగైనెస్ట్ డ్రైవ్ చేయడం వల్ల ప్రమాదాలకి అధిక అవకాశాలు ఉన్నాయి. ఇది కేవలం వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా, ఇతర వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పును కలిగిస్తుంది అన్నారు.అందువల్ల ఈ రకమైన తప్పిదం ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ చేయరాదు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అగైనెస్ట్ డ్రైవ్, తప్పు దిశలో వాహనం నడపడం చట్టపరమైన నేరం అన్నారు.ఇలాంటి ఉల్లంఘనలపై పరవాడ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**జయభేరి, రంగారెడ్డి:**

మంచాల మండలం, ఆగపల్లి వద్ద అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 18 ఏళ్ల ప్రమోద్ కుమార్ నుంచి 1 కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా ఎస్ఓటీ పోలీసులు ఆగపల్లి వద్ద నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన మరో నిందితుడు కిరణ్ నాయక్ పరారీలో ఉన్నాడు. గంజాయితో సహా పట్టుబడ్డ ప్రమోద్ కుమార్‌ను ఎస్ఓటీ పోలీసులు మంచాల పోలీసులకు అప్పగించారు.

## మిథనాల్ ఇథనాల్ వినియోగంపై అవగాహన సదస్సు

**జయభేరి, పరవాడ:**



పరవాడ ఫార్మసిటీలో గల ఎంఏఎస్ఆర్ఎం నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో మిథనాల్ మరియు ఇథనాల్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో ఫార్మా పరిశ్రమలకు మిథనాల్ మరియు ఇథనాల్ వినియోగం నిర్వహణ మరియు రవాణా గురించి ఫార్మా కంపెనీల సిబ్బందికి వివరించడం జరిగినది. తదుపరి నిర్వహణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడంపై వివరించడం జరిగినది. ఈ సదస్సుకు సుమారు 90 పరిశ్రమల నుంచి సిబ్బంది హాజరైనారు. ఈ సదస్సు ఉన్నత అధికారులు డి. శ్రీ రామచంద్ర మూర్తి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విశాఖపట్నం, సిహెచ్. వి. మహేష్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, అనకాపల్లి మరియు వి. సుధీర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తరఫున బి. ఈశ్వరరావు, టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ కె. సురేష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ డి అనిల్ కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్బవరం, వి.వి రమణ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, సబ్బవరం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**జయభేరి, ఉప్పల్ :**

చిలుకనగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ లో తెలంగాణ మడేలయ్య రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండగగా అమ్మవారి జ్యోతి, సారె ఊరేగింపు

**జయభేరి, పరవాడ:**



పరవాడ గ్రామంలో యంగ్ మెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సంతబయల వద్ద గురువారం రాత్రి భవానీలు చే ఘనంగా అమ్మవారి జ్యోతి సారె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానీలు చే జ్యోతి ఊరేగింపు, గ్రామ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది దీనికి యంగ్ మెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమములో గురుభవాని గండి సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్,వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు, కుంద్రపు చినబాబు, రొంగలి అప్పలనాయుడు,గండి శ్రీనివాసరావు, గండి లోకేష్, చుక్కా రవి కుమార్, పిల్లా జగదీష్, గండి రాఘవ, రెడ్డి నారాయణరావు, పరవాడ జగదీష్, వడిశాల సూరిబాబు, బొడ్డు బుజ్జి, గండి సురేష్, కసిరెడ్డి అప్పలరాజు, బొడ్డు శ్రీధర్, చుక్కా రాంబాబు, చుక్కా వెంకటరావు, బండారు ఆనంద్, తేలు రమణజీ, గండి అప్పారావు,పయిల సన్యాసిరావు, తేలు చలపతి రావు, శిర సన్యాసిరావు, కసిరెడ్డి అప్పలరాజు, చుక్కా శ్రీనివాసరావు, రాజాన దివాకర్, అధిక సంఖ్యలో మహిళలలు, భవానీలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం



**జయభేరి, ఎల్బీనగర్ :**

ఉదయం నవరాత్రుల సందర్భంగా మహేశ్వరం నియోజవర్గం శ్రీ రామకృష్ణా పురం డివిజన్ కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ విభాగ ఆది పరాశక్తి శ్రీ పత్సంగిరా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల, శ్రీ రామకృష్ణా పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, దుర్గాప్రసాద్, సాయికుమార్, శ్యామ్ సుందర్ రావు, రామకృష్ణ గౌడ్, ఇన్కమ్ టాక్స్ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రామారావు, శశి యాదవ్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు.



## ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి

- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు


**జయభేరి, జగిత్యాల :**




తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మని స్మరించుకోవడం జరిగింది. "చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం" అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

✍ జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 26:




ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు.

శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం.రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు. టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని..

మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బస్టాండ్, రైల్వేస్టేషన్లలో రద్దీ



✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 26:

తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా. ప్రతి ఏడాది దసరా పండుగ ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తూ ఉంటారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలు దసరా పండుగ వస్తుందంటే ఉత్సాహంగా ఉంటారు. ఎందుకంటే దసరా పండుగకు ముందు బతుకమ్మ వేడుకలు ఉంటాయి. దాదాపు పది రోజులపాటు ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ ఉత్సవాలు.. సద్దుల బతుకమ్మ వరకు కొనసాగుతాయి. తిరిగి ఎప్పుడు తెరుస్తారంటే?పండుగల సీజన్ ప్రారంభం అయింది. ఇప్పటి నుంచి సంక్రాంతి వరకు వరుసగా పండుగలు వస్తుంటాయి. వీటిలో ప్రధానంగా దసరా, దీపావళి, సంక్రాంతి గురించి చెప్పుకుంటారు. అయితే గ్రామాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లినవారు.. ఈ పండుగల సందర్భంగా తిరిగి తమ గ్రామాల్లోకి వెళ్లి సందడి చేస్తారు. కొన్ని రోజులపాటు ఊరు వాతావరణంలో ఉండాలని కోరుకుంటారు. అక్టోబర్ 2న దసరా పండుగ సందర్భంగా ఇప్పటికే పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్ల బాట పట్టారు. హాస్టల్లో ఉన్న పిల్లలను తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు రావడంతో పాఠశాలల్లో రద్దీగా మారింది.మరోవైపు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లో విపరీతమైన ప్రయాణికులు కనిపిస్తున్నారు. పది రోజులపాటు తమ గ్రామాల్లో సందడి చేయాలని కొందరు వెళ్తుంటే.. మహిళలు తమ పుట్టింటికి వెళ్లడానికి ప్రయాణాలు ప్రారంభించారు. ఇలా పది రోజులపాటు బస్టాండ్ లు, రైల్వే స్టేషన్లు రద్దీగా ఉండే అవకాశం ఉంది. అయితే అత్యవసర ప్రయాణాలు ఉండేవారు ఫ్రీ ప్లాన్ గా వెళ్లాల్సిన అవసరం ఉందని కొందరు చెబుతున్నారు. ఎందుకంటే ప్రయాణికుల రద్దీతో బస్సులు, రైల్వేలో వెళ్లడానికి ఇబ్బందులు అయ్యే అవకాశం ఉంటుంది. మరోవైపు రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా సౌకర్యంగా ప్రయాణాలు చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే బస్సులు కూడా రద్దీ కనిపిస్తున్నాయి. ఈ రాష్ట్రంల నుంచి హైదరాబాద్ కు రాకపోకలు సాగించేవారు ఎక్కువగా ఉంటారు. దీంతో హైదరాబాద్ లోని పలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో రద్దీగా కనిపిస్తున్నాయి.ఇంకా దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 22న పాఠశాలలు మూసివేశారు. తిరిగి అక్టోబర్ 4వ తేదీన పాఠశాలలు తెరవనున్నారు. ఆ తర్వాత సంక్రాంతికి కూడా పది రోజులు సెలవులు ఉండే అవకాశం ఉంటుంది. ఇది ఇలా ఉండగా దేవీ నవరాత్రులు కూడా ప్రారంభమయ్యాయి. పది రోజులు అమ్మవారి మండపాల వద్ద కోలాటాలు ఉంటాయి. దీంతో విద్యార్థులు, మహిళలు అమ్మవారి మండపాల వద్ద సందడి చేయనున్నారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి సేవలో ఉంటూ ఉపవాసాలు చేయనున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విదేశాల్లో ఉండేవారు సైతం దసరా పండుగ సందర్భంగా తమ ఇళ్లల్లోకి రావడానికి ఆసక్తి చూపుతారు. దీంతో పట్టణాలు, నగరాలు ఖాళీగా కనిపించే అవకాశం ఉంది. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది.

# నా కొడుకుది హత్యే.. తల్లిదండ్రుల ఆందోళన

✍ జయభేరి, సికింద్రాబాద్:

తమ కొడుకు మృతిని అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకున్న పేట్ బషీర్ బాద్ పోలీసులు ఇప్పటి వరకు ఏమి తేల్చలేదని తల్లి దండ్రులు ఓల్డ్ బోయిన్ పల్లి, హస్మాత్ పేట్ చౌరస్థలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తమ కొడుకుతో పాటు తమ కొడుకును బయటకు తీసుకు వెళ్లిన వ్యక్తుల ఫొటోలతో నిరసన చేశారు. ఈ సందర్భంగా మృతుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ 17ఏళ్ల తమ కొడుకు మొహమ్మద్ షాహిద్ కూరగాయల వ్యాపారం చేస్తూ రెక్కాడితే గానీ డొక్కాడని తమ కుటుంబానికి అండగా ఉన్నాడని తెలిపారు. నెల రోజుల క్రితం ఇంట్లో నిద్రిస్తున్న తమ కొడుకును అర్ధరాత్రి సమయంలో అబ్దుల్ రఫీ, యూసుఫ్ అమీర్ అనే ఇద్దరు వ్యక్తులు బయటకు తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. వారి వెంట వెళ్లిన తమ తనయుడు తిరిగి రాలేదని, ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చిందని, అన్ని విధాలుగా వెతికినా ప్రయోజనం లేక పోవడంతో అల్వాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వివరించారు. ఐతే నాలుగు రోజుల తరువాత పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తమ కొడుకు మృతదేహాన్ని గుర్తించారని చెప్పారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని తమకు అప్పగించారని తెలిపారు. కానీ ఇప్పటి వరకు దర్యాప్తులో ఎటువంటి పురోగతి గతి లేదని వాపోయారు. ఎవరికి చెప్పుకోవాలో, ఏమి చేయాలో తెలియక అత్యంత పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న తమకు తగిన న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. తమ కొడుకుది ముమ్మాటికీ హత్యేనని నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. వారి పరిస్థితి పట్ల స్థానికులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు.

# దంపతుల మృతదేహాలు లభ్యం

✍ జయభేరి, కొమురం భీం ఆసిఫాబాద్:

సిర్పూర్ టీ మండలం అచ్చలి గ్రామ సమీప అడవిలో భీమన్న గుడి ప్రాంతంలో రెండు మృతదేహాలు లభ్యం అయ్యాయి. గ్రామానికి చెందిన పశువుల కాపర్లు దూలం శేఖర్, దూలం సుశీల దంపతుల మృతదేహాలుగా గుర్తించారు., ఏదైనా అడవి జంతువు దాడి చేసిందా లేదా మరేదైన ప్రమాదం తో అయి ఉండొచ్చా అని పోలీసులు అనుమానిస్తున్నారు.

# గంజాయి కేసులో జనసేన కార్యకర్త అరెస్టు

✍ జయభేరి, కుప్పం:

గంజాయి సరఫరా చేస్తున్న జనసేన పార్టీ కార్యకర్త హరికృష్ణను తమిళనాడు పోలీసులు అరెస్టు చేసారు. హరికృష్ణతో పాటు మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. 100 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కుప్పం నుంచి తమిళనాడు కృష్ణగిరి మార్గంగా మదురైకు కారులో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. కుప్పం కృష్ణగిరి రహదారిలోని చిన్నేపల్లి ప్రాంతంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఏపీ రిజిస్ట్రేషన్ టాటా సుమో కారును తనిఖీ చేస్తుండగా 100 కిలోల గంజాయి పట్టుబడింది. మదురై జిల్లా అయ్యంపట్టు గ్రామానికి చెందిన వెల్లపాండీ, ఏపి చిత్తూరు ప్రాంతానికి చెందిన వేణుగోపాల్, కుప్పం నియోజకవర్గంలో కు చెందిన హరికృష్ణ ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

✍ జయభేరి, విశాఖపట్టణం:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది.

యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

# కొత్తగా కారవాన్ పార్క్

✍ జయభేరి, విశాఖపట్టణం:



రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.

ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్ అవుట్ , బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.




## కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

✍ జయభేరి, ఏలూరు, సెప్టెంబర్ 26:


పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్దాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడిపుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు.సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్దాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే.పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చీపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.





## కాంతార ప్రీక్వెల్ కోసం బరిలోకి దిగుతున్న ఎన్టీఆర్..
# ఇక హంగామా ఓ రేంజ్‌లో..

పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కాంతార: ఏ లెజెండ్'. కన్నడలో సంచలన విజయం సాధించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్. రిషబ్ శెట్టి ఈ సినిమాకు కథ, దర్శకత్వం అందించడంతో పాటు ప్రధాన పాత్రలో నటించారు. తాజాగా ఈ చిత్రం తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన కీలక సమాచారం బయటకు వచ్చింది. ఈ భారీ ఈవెంట్‌కు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 28న సాయంత్రం 5 గంటలకు, హైదరాబాద్ లోని జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్ లో ఈ వేడుక ఘనంగా జరగనుంది.

# కట్టప్ప కోణంలో సినిమా?



మహాభారతంలో ప్రతి పాత్రకూ ఓ కథ ఉంటుంది. ఎవరి కథకు వారే హీరో అన్నట్టుగా వ్యాసుడు మహాభారతాన్ని రచించారు. ఆ ప్రేరణతో నే 'బాహుబలి'లోని ప్రధాన పాత్రల్లో ఒకటైన కట్టప్ప కోణంలో కథ తయారు చేసే పనిలో పడ్డారు రచయిత విజయేంద్రప్రసాద్. అసలు కట్ట ప్ప ఎవరు? మా హిష్మతి సామ్రాజ్యానికి నమ్మిన బంటుగా కట్ట ప్ప ఎందుకు మారాడు? కట్టప్ప కుటుంబ నేపథ్యం ఏంటి? ఎందుకు ఏకాకిలా, ఓ బానిసలా ఉండాల్సి వచ్చింది?



# ఆమెనే మొదటి ఛాయిస్...

హీరోయిన్‌గా ఇండస్ట్రీని ఊపేసింది.. నాగార్జున మాత్రం రిజెక్ట్ చేశాడు.. ఆమె ఎవరో తెలుసా.?

ఆమె అందం, అభినయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. క్యూ ఎక్స్ ప్రేక్షన్స్ కు పెట్టింది పేరు ఆ ముద్దుగుమ్మ. ఆమె మరెవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్, డాన్సింగ్ క్వీన్ శ్రీలీల. 2017లో కిస్ అనే కన్నడ సినిమా ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కన్నడలోనే పలు సినిమాలు చేసింది ఈ అమ్మడు. ఆతర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో వచ్చిన రొమాంటిక్ మ్యూజికల్ ఫిల్మ్ పెళ్లి సందడి (2021) తో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. పెళ్లి సందడి విజయం తర్వాత శ్రీలీలకు తెలుగు చిత్రాలలో పలు ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం శ్రీలీల చేతిలో అరడజనుకు పైగా సినిమాలు ఉన్నాయి. పెళ్లి సందడి తర్వాత ధమకా సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మాన్, గుంటూరు కారం చిత్రాల్లో నటించింది. వీటిల్లో గుంటూరు కారం, భగవంత్ కేసరి బాగా ఆడాయి. పవన్ కళ్యాణ్ సరసన ఉస్తాద్ భగత్ సింగ్‌లో నటిస్తుంది ఈ బ్యూటీ. అలాగే రీసెంట్ గా పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అదరగొట్టింది. ఈ సాంగ్ కోసం రూ. 2కోట్లు అందుకుంది ఈ చిన్నది. ప్రస్తుతం ఈ చిన్నది పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది.



# ఓజీలో నేహాశెట్టి స్పెషల్ సాంగ్ కట్..

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజీత్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంచగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషించారు.

# అధికార మదం తలకెక్కిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి



అసెంబ్లీ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే చిరంజీవికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక లేఖను విడుదల చేశారు.

అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ గారు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ గారు మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగింది. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి గారు ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాము.

బాలకృష్ణగారి కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుందీ... ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ గారు నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి గారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి గారిని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్థమవుతోంది. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని హితవు పలుకుతున్నాం. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం. చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ గారు స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బాలకృష్ణ గారు ప్రజాక్షేత్రం తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. అంటూ అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది.

Printed and Published, Editor & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com